# కర్నూలు | నంద్యాల
# వార్త

29 ఆగస్టు , 2024 గురువారం పేజీలు 4


## సాగు నీటి సంఘం ఎన్నికలకు ఎపి క్యాబినెట్ అమోదం

**: మున్నుపాల్టిలో 269 సూపరు న్యూమరీ పోస్టు భర్తికి గ్రీన్ సిగ్నల్**
**: ప్రభుత్వ చిహ్నముతో కొత్తగా 21.86లక్షల పాస్ బుక్కలకు గ్రాన్ సిగ్నల్**
**: రాష్టంలో 2771కొత్త రేషన్ షాపులకు అమోదం**




**నంద్యాల, అగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ అద్యక్షతన క్యాబినెట సమావేషము బుదవారము నిర్వహించారు. ఇందులో రోడ్డు భవనాల వాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి మంత్రి ఫరూక్‌తో పాటు ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఇందులో పలు కీల్క అంశాలపై కా ్యబినెట ముద్ర వేసింది. అందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే మున్నుపాల్టిలో 269 న్యూమరి పోస్టులను భర్తి చేయడానికి గ్రీన్ సిగ్నల ఇచ్చారు. అలాగే అతిముఖ్యమైనదిగా చెప్పుకుంటున్న రాష్టంలో గత ప్రభుత్వతలో రీసర్వే పేరుతో రైతులను పొలాలను సర్వే చేయించారు అందులో 77లక్షల రాళ్లను పొలాల్లో నాటారు వాటికి మాజీ ముఖ్యమంత్రి జగన్ పోటో ఉందని దానాని తొలగించి అ రాళ ్లను ఇతర అవసరాలకు ఉపయోగించుకోవాలని అమోదు ముద్ర వేసింది. అలాగే సర్వే చేసి రైతులకు జగన్ పోటోలతో కూడిన పాస్ పుస్తకాలను జారీ చేశారు నాడు మొత ్తం 21.86లక్షల పాస్ పుస్తకాలు జారీ చేశారు. వాటిని అన్నింటిపై ఎపి రాజముద్ర వేయించాలని క్యాబినెట్ అమోద ముద్ర వేశారు. అలాగే నాడువైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చి న రావర్సు టెండరింగ్ విదానాన్ని ఎపి కా ్యబినెట్ రద్దు చేసింది. పాత విదానములోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు అమోద ముద్ర వేశారు. అలాగే పోలవరము ఎడమ కాలువ పునరుద్ధరణ ఎక్సైజ్ శాఖ పునర్యవస్థీకరణ అమోద ముద్ర చేశారు. మున్నుపాల్టిలో 269 సూపర్ న్యూమరి పోస్టుల భర్తి, కొత్తగా రా ష్ట్ర ంలో 2771 రేషన్ షాపులను ఏర్పాటు చేయాలనే దానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ తెలిపింది.

## క్షేత్ర పాలనాంశాలపై సమీక్ష సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్ర పాలనాంశాలపై బుదువారంనాడు దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు ఆధ్యక్షతన ఆయా విబాగాల ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నేడు జరుగనున్న స్వర్ణరథోత్సవానికి విస్తృత ఏర్పాట్లు, ఆగస్టు 30న జరిగే సామూహిక వరలక్ష్మి వ్రతాలకు సన్నాహేలు, క్షేత్రపవిత్రత కాపాడేందుకు మరిన్ని చర ్యలు, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో చర్చించారు. ఈ సమావేశంలో అన్ని విబాగాల అధికారులు, పర్యవేక్షకులు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, సీనియర్ వేదపం డింతులు, ఆద్యాపక, తదితర సిబ్బంది హాజరైయ్యారు. అదే విధంగా స్థానిక సర్కిల్‌ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు కూడా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో స్వర్ణరథోత్సవం ఏర్పాట్లు, సామూహికవరలక్ష్మి వ్రతం ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వినాయక నిమజ్జన సమయంలో ఉండే భక్తుల రద్దికి అనుగుణంగా చేపట్టవలసిన చర్యలు మొదలైన అంశాల గురించి ఈఓ సమీక్షించారు. అయా విబాగాల అధికారులందరు భక్తులకు తగిన ఏర్పాట్లు విషయంపై సమన్వయంతో ఏర్పాట్లును నిర్వహించాలని కొరారు.



## శ్రీశైలం డ్యాం 4 క్రస్ట్‌గేట్లతో.. నీటివిడుదల..!

**శ్రీశైలంప్రాజేక్టు, ఆగస్టు28, ప్రభాతావార్త**
శ్రీశైలం జలాశయంకు వరద నీరు పోటేత్తు తుండడంతో మరోమారు నీటి విడుదలకు ఇంజనీర్లు సన్నద్దం అయ్యారు. ఈక్రమంలోనే 4 రెడియల్ క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని జలశయం ఇంజనీర్లు బుదువారం నుండి విడుదల చేయడం జరుగుతుంది. ఎగువ పరివాహవ ప్రాంతాల నుండి అత్యధిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో డ్యాంలో గరిష్టస్థాయి నీటినిల్వలను మెయింటినేన్స్ చేస్తు దిగవ సాగర్ జలాశయంకు విడుదల చేయడం జరు గుతుంది. ఒకోక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,12,300 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 30,826 క్యూసేక్కుల నీరు, ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 37,882 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వచ్చి చేరుతన్న వరద నీటిని ఇంజనీర్లు అంచనవేస్తు న్నారు. వరద నీటితో జలాశయం నిడుకుం డాల మారింది. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసులాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 2,85,000 క్యూసేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి గుండా 25,585 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 1,368 క్యూసేక్కుల నీరు మొత్తం 3,11,953 క్యూసే క్యుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం బుదువారం 6గంటల సమయానికి 885.00 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ద్యం 215.8070 టియంసిలుగా నమొదు అయింది. శ్రీశైలం రిజర్వయర్‌కు వచ్చిచేరుతున్న నీటిని ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తు నీటి విడుదల ప్రక్రియ కొనసాగుతుంది.



## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద



**హాలహర్వి, ఆగస్టు28, ప్రభాతవార్త;**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో తుంగభద్ర డ్యాంకు వరదనీటి ప్రవాహం కొనసాగుతోందని డ్యాం అధికారులు తెలిపారు. బుధవారం 21,678 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం డ్యాంలో 88.76 టీఎంసీల నీరు నిల్వ ఉందని, 10.107 క్యూసెక్కుల నీరు వివిధ కాలువలకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వినాయక నిమజ్జనంకు ఏర్పాట్లు చేయండి

**: అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులతో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య సమీక్ష**



**కర్నూలు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గణేష్ ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులతో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట బందొబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. కెసి కెనాల్‌లో నీటి ప్రవాహం అవసరానికి మించి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం నిమజ్జనానికి తగినట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం అయిపోయే వరకు గజ ఈతగాళ్లు ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. లైఫ్ జాకెట్, ఫైర్ వెహికల్స్, లైఫ్ బాయ్స్, రెస్క్యూ టీమ్ లను కూడా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ని ఆదేశించారు. అలాగే చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్న తరుణంలో శానిటేషన్ కి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నగరంలో పని చేయనటువంటి సిసి కెమెరాలు రీప్లేస్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నన్నూరు సబ్ స్టేషన్ కి సంబంధించిన క్రేన్ ను మెయిన్ ఘాట్ లో ఏర్పాటు చేయాలని....


• వివరాలు 2లో


## నూతనంగా నిర్మించిన సమావేశ భవనం ప్రారంభం



**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్తః**
స్థానిక నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో ఉన్నటువంటి భరతమాత టెంపుల్ వెనుక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన టీజీ గోపాల్‌శెట్టి సమావేశ భవనాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, విశ్వహిందూ పరిషత్ నాయకులు బజరంగ్ లాల్ బాగ్డా, రాఘువరెడ్డి, నందిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవహారిక భాషకు పట్టం.. తెలుగు భాష గిడుగుకు చుట్టం..

### తెలుగుకు వెలుగు .. గిడుగు..

- అచ్చ తెలుగు..అభ్యుదయ సమాజానికి వెలుగు..
- జనరంజక సాహిత్యం భాషకు ప్రాణం..
- నేడు తెలుగు భాష దినోత్సవం..

**గిడుగు వెంకట రామ్మూర్తి 162వ జయంతి..**



**కోసిగి, ఆగస్టు 28, ప్రభాతవార్త**
"నోటి మాటకు, చేతిరాతకు సంధానం కుదిరినప్పుడే భాష పోషకంగా ఉంటుంది..ముఖ్యంగా పండితులకే పరిమితమైన భాషను కొద్దిమంది మాత్రమే చదువుకునే వెసులు బాటుగా ఉన్న తెలుగును సామాన్య ప్రజలందరికి అందుబాటులోకి తేవాలన్న దృఢసంకల్పంతో గిడుగు వెంకట రామ్మూర్తి తెలుగు భాషకు పట్టం కట్టారు..శిష్య వ్యవహారిక భాషకు పట్టం కట్టినప్పుడే తెలుగు భాషకు సాధ్యమవుతుందని గిడుగు సంప్రదాయ భాషావాదులపై సుదీర్ఘపోరాటం చేసి తెలుగును పరిచయం చేసారు"..
"ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాము.. కారణం గ్రాంధిక భాషను పండిత జన చెరనుంచి పామర జనులకు చేరువేసే దిశగా నిరంతరం అవిరళ కృషి చేసిన తెలుగు భాషోద్యమ స్ఫూర్తి దాత గిడుగు రామమూర్తి పంతులు.. ఈయన జయంతినే రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా గుర్తించింది""..
గిడుగు రామ్మూర్తి 1863 ఆగస్టు 29వ తేదీన శ్రీకాకుళం జిల్లా ముఖలింగం దగ్గరలో గల పర్వతాలపేట అనే గ్రామంలో జన్మించారు..అంత వరకు గ్రాంధిక భాషలో ఉన్న వచనం గిడుగు రామ్మూర్తి ద్వారా నిత్య వాడుక భాషలోకి తీసుకు రాబడి తెలుగు భాష మాధుర్యం సామాన్య ప్రజానీకానికి చేరువ చేయబడింది.. తద్వారా పండిత జన సమూహాలకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకత, అర్హత కలిగిన ప్రతి వారి ముంగిటకు చేరింది..తన తండ్రి వీర్రాజు రెవెన్యూ అధికారిగా పనిచేయడంతో రామ్మూర్తి 1875 వరకు ఆ ఊరిలోనే ప్రాథమిక విద్య సాగించాడు..కాగా తండ్రి బదిలీపై చోడవరం వెళ్లిన తరువాత తండ్రి అక్కడే మరణించడంతో కాల క్రమేణ చదువును పూర్తి చేసుకుని పర్లాకిమిడి రాజావారి పాఠశాలలో కేవలం రూ.30ల జీతానికి ఉపాధ్యాయునిగా చేరారు.. ఇతనికి అప్పటికే తల్లి, ఇద్దరు అక్కా, చెలెళ్లు ఉన్నారు..అనంతరం ఈయన 1886లో ఎఫ్ఎ, 1894లో బిఏ పూర్తి చేసారు..ఆ తరువాత రామ్మూర్తికి కళాశాలలో తరగతులు చెప్పే అవకాశం కలిగింది..ఇదిలా ఉండగా అడవుల్లో ఉండే వారికి చదువు చెప్పాలని కోరిక పుట్టింది.. దీంతో తెలుగు, సవరభాష రెండూ వచ్చిన వ్యవహారకర్తను ఇంట్లోనే పెట్టుకుని రామమూర్తి సవర భాషను నేర్చుకున్నారు.. అక్కడి నుండి సవరభాషలో పలు పుస్తకాలు రాసి, సొంత ఖర్చులతో స్కూల్స్ స్థాపించి అధ్యాపకులను ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లిస్తూ సవర పిల్లలకు చదువులు చెప్పించేవారు..ఈయన కృషిని గుర్తించి మద్రాసు ప్రభుత్వం 1913లో రామ్మూర్తికి 'రావుబహదూర్' బిరుదుతో సత్కరించింది.. ఆ తరువాత 1931లో ఇంగ్లీసులో సవరభాష వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కళాశాలను స్థాపించారు.. 1906 నుంచి 1940 వరకు దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు ఆయన తెలుగు భాషాభివృద్ధికి చేసిన అవిరళ కృషి అజరామరం.. తెలుగు అను పత్రిక ద్వారా వ్యవహారిక భాషపై ప్రచురించిన పలు శీర్షికలు, కథనాలు నేటికీ తెలుగు భాషా పరిరక్షణలో ప్రధాన భూమిక వహిస్తున్నాయి.. ప్రాచీన సంస్కృత భాష జాలం నుంచి విడివడి ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషపై పట్టు....


2లో


## మైనరు బాలిక.. మానసిక వికలాంగురాలుపై అత్యాచారం

**: ఏడాది నుండి బాలికపై ముగ్గురు యువకులు సామాహిక అత్యాచాం?**
**: బాలిక తల్లిదండ్రుల పిర్యాదులో పోక్సో చట్టం కింద కేసు**



**కోవెలకుంట్ల, అగస్టు 28,ప్రభాతవార్త**
సమాజములో విద్యార్థులు నానాటికి చెడు ప్రవర్థన మితిమీరి పోతుంది. చిన్న వయస్సులోనే బాలికలను వేదించడము అత్యాచారాలు చేయడము పరిపాటి అయింది. నందికోట్కూరు ఘనట మరువ మునుపే కోవెలకుంట్లలో మగ్గురు యువకులు కలిసి మూగ మానసిక వికలాంగురాలిని అత్యాచారము చేశారు. పూర్తి వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల పట్టణం ఒక కాలనీకి చెందిన . ఈ బాలిక పుట్టుకతోనే మూగ, దానికి తోడు మానసిక వికలాంగురాలు అంటే మతిస్థిమితము సరిగా లేదు. అదే కాలనీకి చెందిన సంతోష్, అజయ్, సుబాస్ అనే విద్యార్థులు (యువకులు) నిత్యము అ బాలికను పాడుబడిన బిసి వసతి గృహములోకి తీసుకుని వెళ్లి అత్యాచారము చేసేవారని సమాచారము అయితే ఇటీవల యువకుల మద్య ఘర్షన జరుగడముతో ఈ అత్యాచార విషయం బయట పడింది. అయితే రెండు రోజులు క్రితము బాలికను మరోక యువకుడిపై కొందరు దాడి చేయగా విషయం బయట పడింది. దీనితో పోలీసులు రంగ ప్రవేషము చేసి బాలికలనువైద్య పరీక్షల నిమిత్తము నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి పంపించి నిందితులను అదుపులోకి తీసుకుని తల్లి పిర్యాదు మేరకు అత్యాచారము, పోక్సు చట్టం కింద కేసు నమోదు చేశారు.

**అత్యాచారము లైంగికదాడి చేసిన యువకులు అరెస్టు-డియస్‌పి**
కోవెలకుంట్ల పట్టణంలో మైనరు మానాసిక వికలాంగురాలైన బాలికను అత్యాచా రముబు, లైంగికదాడికి పాల్పడిన ముగ్గురు యువలకులను అరెస్టు చేసినుట డియస్‌పి రవికుమారు చెప్పారు. 27వ తేది రాత్రి 11గంటల సమయంలో మైనరు బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు పోక్సో అత్యాచారము లైంగిక దాడి కేసు నమోదు చేసిని నిందితులైన సుగాలి సంతోష్ నాయక్, అంజయ:, సుబాష్‌లను 28వ తేది మద్యహ్నాము 3గంటలకు అరెస్టు చేసికోర్టులో హాజరు పరచామని డియస్‌పి చెప్పారు.

## ప్రజలు కక్షలు వీడి ఐక్యమత్యంతో మెలగాలి _ డియస్పీ రామాంజి నాయక్

**నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:**
గ్రామంలో ప్రజలు కక్షలు విడనాడీ ఐకమత్యంతో ప్రాంత వాతావరణంలో మెలగాలని ఆత్మకూరు డియస్పీ రామాంజి నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశ్యాల మేరకు ఫ్యాక్షన్ గ్రామం అయిన మల్యాలను సంధర్శించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తల్లిదండ్రులు తమ పిల్లలను భాగా చదివించి వారు ఉన్నతస్థాయిలో స్థిరపడేలా చూడాలని గొడవల వలన జీవితాలు నాశనం అవడమే తప్పని కావున అందరు ఎలాంటి గొడవలకు తావ్వికుండా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి. ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సైలు చంద్రశేఖర్, సురేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయండి

**- 15 రోజులలో క్లస్టర్ల వారిగా పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్త:**
మమాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన పనులను క్లస్టర్ల వారిగా 15 రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఎం. పి. డి. వో. ఏపిడిలను క్షేత్రస్థాయి సిబ్బంది ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఉపాధి మామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్ 100 రోజుల పని దినాల కల్పన హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాలంటేషన్, ఫారం ఫాండ్స్, రూప్ టాప్ వాటర్ హార్వేస్టింగ్ , పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పీడి రామచంద్రారెడ్డితతో కలిసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లలస్టర్ల వారీగా సమగ్రంగా సమీక్షించారు, ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన పనుల లక్ష్యాల ప్రగతిలో మన జిల్లా దిగువ స్థాయిలో ఉందని చేపట్టిన పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, రుద్రవరం తదితర మండలాల లక్ష్యసాధనలో జీరో శాతంతో పేలవమైన పనితీరు కనిపిస్తుందన్నారు. పద్దతి మార్చుకొని మెరుగుపరుచుకోవాలన్నారు. వేతన దారులకు వంద కొజుల పనిదినాలు కల్పించడం లేబర్ బడ్జెట్‌ను మెరుగు పర్చడం నిర్ధేశించిన పది అంశాల్లో వెనుకబడిన జిల్లాను దిగువ స్తానంలో ఉంచడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సంభందిత సిబ్బందిని ప్రశ్నించారు. సెప్టెంబర్ రెండవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉంటుందనిఈ మేరకు క్షత్రస్థాయిలో సిబ్బంద్ది దృక్పదాన్ని మార్చుకొని మరో 15 రోజుల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో మెరుగైన ర్యాంకింగ్ తీసుకువచ్చి టాప్ 5లో ఉంచాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు.

## అసాంఘిక కార్యాకలాపాలపై ఉక్కు పాదం -డిఐజి



**కోవెలకుంట్ల, అగస్టు 28, ప్రభాతవార్త :**
కర్నూలు రేజ్‌పరిదిలో ఉన ్న అసాంఘిక కారా ్యకలాపాలపై ఉక్కు పాదము మోపామని కర్నూలు రేంజి డిఐజి కోన ప్రవీణ్‌కుమారు చెపా ్రరు. బుదవారము మద్యహ్నాము కర్నూలు రేంజ్ డిఐజి, నంద్యాల, యస్‌పి అదిరాజ్‌సింగ్ రాని కలిపి కోవెలకుంట్ల దొర్నిపాడు, చాగలమర్రి అళ్లగడ్డ పోలీసు, స్టేషన్‌లు సర్కిల్ కార్యాలయాలను తనికీ చేశారు. ఈసందర్భముగా డిఐజి మాట్లాడుతూ కర్నూలు రేంజ్ పరిదిలో ఉన్న అసాంఘిక కార్యాకలాపాలుపై నిత్యము నిఘా ఉంచి నివారిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా మట్కా, జూదము, ఇవతర అసాంఘికె కార్యాకలాపాలను నివారించడానిక మా సిబ్బంది నిత్యము శ్రమిస్తున్నారని చెప్పారు. కోవెలకుంట్ల పట్టణంలో మైనరు బాలికపై ముగ్గురు యువకులు అత్యాచారము, లైంగిక దాడి ఘనటపై డిఐజిని వివరణ కోరగా తనకు ఇప్పుడే తెలిసిందని వెంటనే వారిని అరెస్టు చేసి పోక్సో చట్టంకింద కేసు నమోదు చేయాలని అదేశాలు జారీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో డియస్‌పి రవికుమారు, సిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.




# గర్భిణీ మహిళలు, బాలింతలకు సురక్షితమైన వైద్యం

**: చెంచు గిరిజన మహిళకు సాదారణ కాన్పు**

**: ఆరోగ్య శ్రీ సేవలను విస్తృతంగా కొనసాగిస్తాం**

**: ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న సేవలపై ప్రత్యేక కథనం**



**ఆత్మకూరు, ఆగష్టు28, ప్రభాతవార్త:** మానవ సృష్టిలో దేవుని కన్న అత్యధికంగా ప్రజలు పూజించే దేవుడు వైద్యులు అని చెప్పవచ్చు. అత్యావసర పరిస్థితులో ప్రాణాలను కాపాడుతూ నిరంతరం రోగులకు సురక్షితమైన వైద్య సేవలు అందిస్తూ అందరిని మానవత్వంతో సమానంగా చూసుకుంటూ ముందుకు వెళ్తున్న ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాఖ అధికారులపై ప్రత్యేక కథనం.. శ్రీశైలం నియోజకవర్గంలోని సామాజిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సాదారణ కాన్పులు చేస్తూ చెంచు గిరిజన మహిళలకు అన్ని విదాలుగా మౌళిక వైద్య సేవలను అందిస్తున్నారు. నందికొట్కూరు నియోజ కవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని ఎర్రమఠం చెంచు గూడెంకు చెందిన బ్రహ్మారాంభిక అనే చెంచు గిరిజన మహిళ గర్భవతి రక్తం తక్కువగా ఉండడంతో ఉమ్మడి జిల్లా అయిన కర్నూలులో ప్రభుత్వ వైద్యశాలలో గత మూడు రోజుల క్రితం రక్తం ఎక్కించి కాన్పు చేసేందుకు వైద్యాధికారులు అక్కడా అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే అక్కడ సరైన వైద్యం అందదు ఏమో అనే భయంతో ఆసుపత్రి నుంచి తిరిగి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యులను సంప్రదించారు. రక్తం ఎక్కించి వెంటనే బిడ్డ ప్రాణాలు ముఖ్యం అంటూ వైద్యులు బ్రహ్మారాంభిక చెంచు గిరిజన మహిళ బిడ్డకు జన్మనిచ్చారు. మగ బిడ్డ పుట్టడంతో ఆ తల్లి ఎంతో సంతోషంను వ్యక్తం చేస్తుంది. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, గర్భవతులకు, బాలింత లకు, పురటి పిల్లలకు అన్ని విదాలుగా వైద్య సేవలు అందించే విదంగా వైద్యాధికారులు ముందుకు వెళ్తున్నారు. అరకొర వసతులు ఉన్నప్పటికి ప్రాణం విలువ తెలిసిన వైద్యులు ప్రాణం కోసం ఎంతో వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కార్పోరేట్ తరహాలో ప్రవేట్ వైద్యశాలను పారిశుద్ధ్య పనులు నిర్వహించి రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. చుట్టు పక్కన మండలలో అత్యావసర పరిస్థితులో వందల మందికి ఓపి అందిస్తూ 24 గంటలు రోగులకు సేవలు అందించే విదంగా వైద్య సిబ్బంది ముందుకు వెళ్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవలను విస్తృతంగా కొనసాగించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు మరో సమాచారం. ఈ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి, పాములపాడు, ఆత్మకూరు పట్టణంతో పాటు, వెలుగోడు ప్రాంతాల నుంచి అత్యధికంగా గర్బవతులు, బాలింతలు ఈ ఆసుపత్రిలోనే కాన్పులు కొనసాగిస్తున్నారు. ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రాయుడు




ఆధ్వర్యంలో సురక్షితమైన వైద్యశాలు అందించేం దుకు మరింతగా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని ప్రజలకు రోగులకు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ మహిళలకు వైద్యసేవలు అందించేందుకు పర్యవేక్షణ కొనసాగిస్తూ నిరంతరం ప్రజా సేవకు అంకితమైయ్యారు. వైద్యశాల స్టాప్ నర్సు వసంతకుమారి, నర్సింగ్ అధికారి సరోజినిదేవి, నర్సులు మానస, అరుణ, ల్యాబ్ టెక్నిషియన్ రాజు, వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేస్తు సాదారణ కాను ్రలు, రోగులకు సేవలు అందిస్తున్నారు.



## వినాయక నిమజ్జనంకు ఏర్పాట్లు చేయండి

**(మొదటి పేజీ తరువాయి ) :** ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. కర్నూలు రూరల్ తహసిల్దార్, కల్లూరు తహసిల్దార్ లు కూడా ఒక ఒక క్రేన్ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ఘాట్ కి లైజన్ అధికారులను నియమించుకుని నిమజ్జనం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయా శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన రావు, కర్నూల్ ఆర్డిఓ శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, ఆదోని ఆర్డీవో విశ్వనాధ్, గణేష్ ఉత్సవం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, కర్నూలు నగర అధ్యక్షులు డా.మోక్షేశ్వర్, జిల్లా సహకార్యదర్శి రంగస్వామి, సుధాకర్, సిటీ జనరల్ సెక్రెటరీ జనార్ధన్, కోడుమూరు గణేష్ కార్యదర్శి నటరాజ్, నగర సహ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవహారిక భాషకు పట్టం..తెలుగు భాష గిడుగుకు చుట్టం..

**(మొదటి పేజీ తరువాయి ) :** సాధించాలని, జాతి పటిష్టతలో వ్యవహారిక భాష ప్రధాన పాత్ర వహిస్తుందని వ్యవహారికోద్యమానికి రూపకల్పన చేసిన వారు గిడుగు రామ్మూర్తి పంతులు..ఇలా తన మాతృభాష తెలుగుపై ఉన్న మక్కువతో గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు ఎనలేని గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి.. ఆదర్శప్రాయుడుగా నిలిచారు.. అటువంటి మహోన్నత వ్యక్తి, రచయిత గిడుగు 1940లో తుదిశ్వాస విడిచే వరకు తెలుగుభాష అభివృద్ధి కోసమే కలవరించాడు..కాగా గిడుగు రామ్మూర్తి పుట్టిన రోజును తెలుగు భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం జరుపుకోవడం ఆయనకు తెలుగు వారు ఇచ్చే జాతి గౌరవం..తెలుగు భాషను ప్రేమించి ఆరాధించే ప్రతి ఒక్కరి హృదయాల్లో గిడుగు రామ్మూర్తి చిరస్థాయిగా నిలిచిపోతారు.. ఇదిలా ఉండగా తండ్రికి తగ్గ తనయుడన్నట్లు రామ్మూర్తి కుమారుడు గిడుగు సీతాపతి మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ కళాప్రపూర్ణ బిరుదులు పొంది శబాష్ అనిపించుకున్నారు..

## ఆలూరు తాలుకా యూనిటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆలూరు రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:** ఆలూరు తాలుకా యూనిటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొలగవెల్లికి చెందిన ఫాస్టర్ మారెన్న సాయి పోగుల, కార్యదర్శిగా బన్నూరు శ్యాంబాబులు ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అసోసియేషన్‌కు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ నంబర్ 216ను కేటాయించింది. ఉపాధ్యక్షులుగా బెనోహార్, సహాయ కార్యదర్శిగా విజయ్ కుమార్‌లను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రైస్తవులకు స్మశానాలకు స్థలం కేటాయించాలన్నారు. అలాగే ప్రతి మండలంలో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి ఫాస్టర్లకు ఇళ్ల స్థలాలతోపాటు రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ఫాస్టర్లను ఎస్సీలుగా పరిగణించాలని కోరారు.

## లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

**ఆలూరు రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:** వివిధ కేసుల్లో కోర్టులు, పోలీసు స్టేషన్ల చుట్టు తిరుగుతూ ఇబ్బందులు పడకుండా వచ్చేనెల 14వ తేదిన నిర్వహిస్తున్నట్లు మెగా లోక్అదాలత్‌లో రాజీ పడి కేసులను పరిష్కరించుకోవాలని ఆలూరు ఎస్ఐ వెంకట నరసింహులు కక్షిదారులకు సూచించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కక్షిదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామాల్లో అల్లర్లు, ఘర్షణలు సృష్టిస్తే ఎంతటి వారిపైనను కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అధికారులు హాజరు కాని సర్వసభ్య సమావేశం ఎందుకు..?

దేవనకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త

ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో జరిగే సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖ అధికారులు సక్రమంగా హాజరు కానప్పుడు సర్వసభ్య సమావేశాలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కావని తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి తపాల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసి, ఆర్అండ్‌బి, పశు వైద్య, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్ వంటి ప్రధాన శాఖల అధికారులు గైర్హాజరు అయినప్పుడు సమస్యలు ఎలా పరిష్కారానికి నోచుకుంటాయని ఎంపిపి లక్ష్మీదేవి ఎంపిడిఓ గౌరీదేవిని ప్రశ్నించారు. అందుకు వారు సమాధానం ఇస్తూ సంబంధిత ఉన్నత శాఖ అధికారులకు గైర్హాజరు అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ మండలంలో 65వేల ఎకరాల్లో ప్రధాన పంటలైన వేరుశనగ, పత్తి, ఆముదం, టమోటా, జొన్న, సజ్జ వంటి పంటలు రైతులు సాగు చేశారని పంట నమోదు చేసుకున్న రైతులందరు తప్పనిసరిగా ఈకెవైసి చేసుకోవాలన్నారు. ఈఓఆర్‌డి సూర్యనారాయణ మాట్లాడుతూ వర్షాకాల సీజన్‌లో భాగంగా మంచినీటి ట్యాంకుల శుభ్రం, పారిశుద్ధ్య నివారణపై సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు పెంచుకునే రైతులకు చీని, మామిడి, సపోటా, సీతాఫలం, అల్లనేరుడు, నేరేడు వంటి మొక్కలను ఉచితంగా అందించి మూడు సంవత్సరాల పాటు పోషణకు నిధులు ఇస్తామని ఆసక్తి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేకలు, గొర్రెలు, ఆవుల పోషణదారులకు గోకులం పథకం కింద షెడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. పశుపోషణదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో జరిగే పనుల గురించి వివరించారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకంనకు ఇరువురు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త

శ్రీశైలం మహాపుణ్యక్షే త్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథనకంనకు విజయవాడ వాస్తవ్యులు శింగంశెట్టి స్వప్న దంపతులు రూ.1,00,116/-ల విరాళంను, తెలంగాణా రాష్ట్రం హైదరబాద్ వాస్తవ్యులు కె.సాయి మౌనిక దంపతులు రూ.1,00,116/-ల విరాళంను పర్యవేక్ష కులు టి.హిమబిందుకు, స్వర్ణలతకు ఇరువురు దాతలు విడివిడిగా విరాళంను అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## వసతి గృహాల మరమ్మతులకు ప్రతిపాదనలు

నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త: పట్టణంలోని సాంఘీక సంక్షేమశాఖ బాలుర మరియు బాలికల కళాశాల వసతిగృహాలకు ప్రధాన మంత్రి అనుసుచిథ్ జాతి అభ్యుదయ యోజన కింద వసతి గృహాల మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపినట్లుగా వార్డెన్ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఉచితంగా ప్రవేశాలు పొందడంతో పాటుగా ఉచిత తమ నైపుణ్యాలను పెంపొంధించేందుకు స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాల నుండి నందికొట్కూరులో ఇంటర్, డిగ్రీ చదువుతెఉన్న విద్యార్థులకు సంక్షేమ వసతి గృహంలో చేరు విధంగా ప్రజా ప్రతినిధులు ప్రోత్సాహించాలని ఆయన తెలిపారు.

## అమరువీరుల త్యాగాలు మరువలేనివి

**పాములపాడు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగిన బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని సిపిఎం నాయకులు రమణ, స్వామన్న, వెంకటేశ్వర్‌రావులు అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ బిల్లుల పెంపుకు నిరసనగా అప్పటి చంద్రబాబు ప్రభుత్వంపై ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యమాన్ని అణిచివేసేందుకు పోలీసులు ఉద్యమకారులపై జరిపిన కాల్పుల్లో మరణించిన విద్యుత్ పోరాట అమరుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగస్వామి, వెంకటేశ్వర్లు, బాలయ్య, సేవా భారతి సంస్థ అధ్యక్షులు షర్పుద్దిన్ అలీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు

తుగ్గలి, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తుగ్గలిలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక తుగ్గలి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో శ్రీ కృష్ణ భగవానుడి విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకంటే ముందుగా తుగ్గలి ఇంచార్జ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, విఆర్ఓలు నాగేంద్ర, రెహమాన్‌లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, వీరన్న, వెంకటేష్, ధనుంజయ, నిరంజన్, చెన్నయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

హొళగుంద, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండల పరిధలోని లింగంపల్లి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బలరామిరెడ్డి, శేషగిరి, రోహిత్, వడ్డే శ్రీనివాసులు ఎంపిడిఓను కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒకే వర్గానికి చెందిన వారిని పనులలో పెడుతూ వివక్ష చూపుతున్నారన్నారు. గ్రామంలో లేని వారి పేర్ల మీద హాజరు వేసుకుని ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ స్వయంగా తన పేరు మీద మస్టర్లు వేసుకుని తన ఖాతాకు డబ్బును జమ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ జీతం తీసుకుంటూ ఇలా చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వర్క్‌ఫైల్స్, జాబ్ కార్డులు నిర్వహించడం లేదని గ్రామంలో 200మంది సింగల్ జాబ్ కార్డు ఇచ్చారన్నారు. అదేగ్రామంలో ఎస్‌సి, ఎస్‌టిలకు బోరు బావి కింద ఉన్న రైతులు హార్టికల్చర్ వేయకుండ అడ్డుకుంటున్నారన్నారు. గ్రామంలో ఐదెకరాలు పైబడిన రైతులకు పొలంలో పెట్టకుండానే హాజరు వేస్తున్నారని, కావున ఐదెకరాలు పైబడిన రైతులకు హార్టికల్చర్ మొక్కలు నాటించడం జరిగిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు పనులకు కల్పించడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్‌కు అనుకూలమైన వారికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని మండిపడ్డారు. కావున అధికారులు తమ గ్రామాన్ని సందర్శించి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గ్రామల సమస్యలపై బిఎస్ఎస్ పోరాటం

**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్న గ్రామాల సమస్యల పరిష్కారం కోసం బిఎస్ఎస్ పోరాటం చేస్తుందని బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ అన్నారు. బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాయలంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో గోడ పత్రికలు విడుదలచేసి రాష్ట్ర చైతన్యయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అమ్రేష్ మాట్లాడుతూ దేశంలోని సుమారు 80శాతం ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల్లో అభివృద్ధి జరగలేదన్నారు. ఈ చైతన్య యాత్రలు వివిధ దశల్లో చేపడతామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, కరువు, సాగునీటి అంశాలపై సమస్యలు ప్రజలనుండి తెలుసుకుంటామన్నారు. మొదటి విడతగా ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఈ యాత్రలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు విజయుడు, దేవేంద్ర, ప్రసన్న, నరసింహస్వామి, లోకేష్, వీరేష్, విజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైలదేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాన్స్‌జెండర్స్ సదరం సర్టిఫికెట్ల మంజూరు

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాన్స్ జెండర్స్ సదరం సర్టిఫికెట్లు ఐదు మందికి మంజూరు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ సర్టిఫికెట్ల కొరకు 8 మంది పాల్గొనగా అందులో బుధవారం అర్హులైన వారిలో యూరాలజీ, ఎండోక్రైనాలజీ, సైకియాట్రిక్ విభాగాలకు చెందిన వైద్యులు పరిశీలించి అర్హులైన 5 మందికి ట్రాన్స్ జెండర్స్ సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి బాయి, సదరం క్యాంప్ ఇంచార్జ్ శేహనాజ్ బేగం, అనిల్‌కుమార్, ట్రాన్స్ జెండర్ కో-ఆర్డినేటర్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కొత్తపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని తహశీల్దార్ ఉమా రాణి కేజీబీవీ పాఠశాల సిబ్బందికి సూచించారు. బుధవారం ఆమె కేజీబీవీ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. భోజనం నాణ్యత, ఇతర సౌకర్యాల గురించి విద్యార్థినిలతో ఆరాతీశారు. ఆడుకునేందుకు ఆట స్థలం, స్టడీహాల్, మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. డిటీ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సర్వీసులు అంధించాలి -కలెక్టర్

**నంద్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్త:** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణంలోని రైతు నగరంలోని 22 మరియు 1వ సచివాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాళజ సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది హాజరు శాతం, వారు పని చేస్తున్న తీరుపై ఆరా తీశారు. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేస్తున్న ప్రతి ఒక్క సర్వీసును నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని తెలిపారు.

## అట్టహాసంగా జరుపుకున్న విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి ఉత్సవాలు

**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజ సంఘటన కోసం స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఈసంవత్సరం షష్టిపూర్తి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటుంది. గత 60 సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్ ఎన్నో ఉద్యమాలు సంఘర్షణలతో హిందూ సమాజ సంఘటన కోసం కృషిచేసింది. ఈ20 సంవత్సరాల్లో విశ్వహిందూ పరిషత్ చిట్టచివరి యూనిట్ అయినా గ్రామస్థాయి వరుకు చేరగలిగింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల అక్రమ మత మార్పిడిలను అడ్డుకుంటామని చెప్పి ఒక కార్యక్రమానికి చెప్పడానికి విశ్వహిందూ పరిషత్ ఆహ్వానిస్తుంది. కేవలం అక్రమ మతమార్పిడిలే కాకుండా కేంద్రప్రభుత్వం చేసినటువంటి గో రక్ష చట్టాలను కూడ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విశ్వహిందూ పరిషత్ తమవంతు సహకారం అందించగలరని తెలియజేస్తున్నాం. శ్రీశైలం, తిరుపతి లాంటి పుణ్యక్షేత్రాల్లో అన్యమతస్థులైనటువంటి ఉద్యోగులు, వ్యాపారస్థులు వారి వ్యవహారం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అటువంటి వారిని వెంటనే గుర్తించి కేవలం హిందువులను మాత్రమే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం. హిందూదేవాలయాల భూముల అన్యాక్రాంత విషయంలో కూడ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించాలని దేవాలయ నిర వ్హణలో కూడ ప్రభుత్వం జోక్యం లేకుండా హిందూ సమాజానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు, క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరామయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటిపాల్గొన్నారు.

## ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

దేవనకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతోందన్నారు. కరువుతో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్నారని వలస వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని అయితే చదువుకోవడానికి పాఠశాలలు ఉన్నా ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి మూసివేసిన బిసి బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించి, బిసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, నాయకులు ఉమేష్, సురేంద్ర, అభి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదైన సాధించాలనే పట్టుదల చిన్ననాటి నుండే ఉండాలి

**ఆదోని, ఆగస్టు 28, ప్రభాతవార్త** విద్యార్థులకు ఏదైనా సాధించాలనే పట్టుదల చిన్ననాటి నుండే ఉండాలని మిల్టన్ పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాయలసీమ స్థాయి విద్యార్థి సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో వివిధ రంగాలలో నిష్ణాతులైన పిల్లలకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్బంగా మిల్టన్ స్కూల్ ఆదోని విద్యార్థి యు రూపాల్ సాయిశ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన పోటీలో మొదటి స్థానం సాధించింది. అలాగే కూచిపూడి గ్రూప్ డాన్స్ ప్రోగ్రాంలో మూడవ స్థానాన్ని గెలుచుకుంది. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థికి చదువుతో పాటు సంస్కారం వివిధ పోటీలలో పాల్గొనే శక్తి చిన్నప్పటి నుంచే కలగాలని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన రూపాల్ సాయిశ్రీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మానసిక ఉత్సాహం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమన్నారు. అనంతరం రూపాల్ సాయిశ్రీని ప్రత్యేకంగా అభినందిస్తూ తల్లిదండ్రులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జట్టుకు క్రీడా దుస్తులు పంపిణి

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ ఉషూ పోటీల్లో పాల్గొంటున్న జిల్లా జట్టు క్రీడ దుస్తులు పంపిణి చేస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షులు బందికే జగదీష్ తెలిపారు. ఈనెల 29, 30 తేదిల్లో రాజమండ్రిలో జరగబోయే సబ్ జూనియర్, సీనియర్ రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో పాల్గొంటున్న జిల్లా జట్టుకు బుధవారం స్థానిక స్పోర్ట్స్ కార్తి అవుట్ స్టేడియంలో క్రీడాకారులకు దుస్తులు పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఉషూ సంఘం అధ్యక్షులు జగదీష్, సెట్కూరు సిఈఓ రమణ, డిఎస్‌డిఓ భూపతిరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు ఉషూ మాస్టర్స్‌లో రాణించాలని ఈపోటీల్లో మంచి ప్రతి పని ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులకు దుస్తులు పంపిణి చేశారు. సబ్ జూనియర్ ఈవెంట్లో 18 బాలురు, 18 మంది బాలికలు పాల్గొన్నారు. సీనియర్ ఈవెంట్లో 10 స్త్రీలు, ఇద్దరు పురుషులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కోచ్‌లుగా చిన్న శ్రీనివాసులు, నాగసులోచనలు పాల్గొన్నారని జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు తెలిపారు.

## సాగునీటి సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలి

దేవనకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై మండల ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కారానికై ప్రయత్నం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం దేవనకొండలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్బంగా ఏపి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాన్ని ఎంపిడిఓ, మండల ప్రజాప్రతినిధులకు అందచేశారు. ఈ సందర్బంగా వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలో సాగునీటి ప్రధాన వనరు అయిన హంద్రీనీవా సమస్యలు 20ఏళ్లుగా నానుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మండల ప్రజానీకం ఎంతో గౌరవంతో ఆశతో మీ పట్ల అభిమానంతో మిమ్మల్ని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని ప్రజల ఆకాంక్షలకనుగుణంగా రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూరి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ భాషా, మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాషా, సీనియర్ నాయకులు బజారి, కెపి రాముడు, ప్రజాసంఘాల నాయకులు సుధాకర్, కౌలుట్ల, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంలకు శాశ్వత కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలి

**నంద్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ముస్లీంలకు బీసీ ఈ కింద శాశ్వత కులదృవీకరణ పత్రాలు జారీ చేయాలని ముస్లీం జేఏసి కన్వీనర్ గన్ని అబ్దుల్ కరీం, కో-కన్వీనర్ షేక్.మహబూబ్‌బాషా డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ముస్లీం మైనార్టీలకు ఇప్పటికే రెవెన్యూ శాఖ ద్వారా బీసీ ఈ కింద కులదృవీకరణ పత్రాలు ఇస్తున్నారని కాని అందులో జాప్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అభ్యసించే విద్యార్థులకు ఉద్యోగాలకు వెళ్ళేటప్పు వారికి ఏవైన ప్రభుత్వ పథకాలు అందుకునే మహిళలకు తీవ్ర ఇబ్బందులు పడదుతున్నారని తెలిపారు. టిడిపి, జనసేన, బీజేపి కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు శాశ్వత కులదృవీకరణ పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చారని అందులో బాగంగా ముస్లీంలకు కూడా శాశ్వత పత్రాలలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఇద్రిస్ రహిమాన్, జుబేర్‌పుణ, సుహైల్‌రానా ముల్లాఖాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుపలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## గ్రామాభివృద్దికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**:- సీతారాముల కళ్యాణ నూతన రథోత్సవానికి సొంత నగదు ఒప్పందం**

**:- సర్పంచ్ గౌరవ సలహాదారుడు, టిడిపి కార్యనిర్వహణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర**

**తుగ్గలి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గ్రామాభివృద్దికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ గౌరవ సలహాదారుడు, టిడిపి కార్యనిర్వహణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో గ్రామ సర్పంచ్ రవిప్రసాద్ ఆద్వర్యంలో పంచాయతీ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ గ్రామాలు అభివృద్దిలో పయనించాలంటే ఆ గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ది పనులు చేయాలనే ఉద్దేశ్యంతోనే అధికారులు గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామసభల ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి గ్రామ ప్రజల ఆమోదం ద్వారా వాటిని పరిష్కరించి స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వారానే గ్రామాలు అభివృద్ధి దిశగా అడుగులు పడబోతున్నాయన్నారు. అలాగే తుగ్గలి గ్రామంలో దళిత, బిసి కాలనీలో సిసిరోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్‌టిఆర్ కాలనీలో గ్రావెల్ రోడ్డును వేయడం జరుగుతుందన్నారు. శ్రీరాముల నవమి దేవాలయానికి నూతన తేరునకు నిర్మాణానికి గ్రామపెద్దల సమక్షంలో గ్రామపెద్దల నిర్ణయం మేరకు రూ.12,50,000లు తన సొంత డబ్బులతో ఒప్పందం చేశారు. తేరు తయారుదారునికి రూ.4లక్షల నగదును అడ్వాన్సుగా ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు గ్రామంలో ఎవరైనా సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని, ప్రజలకు ఎల్లవేళల తాను అండగా ఉంటానన్నారు. మాజీ సర్పంచ్ రామాంజనేయులు, గ్రామ పెద్దలు అల్లాబకాష్, ఇస్మాయిల్, భాస్కర్, హయత్, ఆకుల శ్రీనివాసులుతో పాటు వార్డుమెంబర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తిమృతి

**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో ఈనెల 26వ తారీఖున అనగా సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన కురువ చిన్న వీరనాగుడు(49) అనేవ్యక్తి చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కాచాపురం గ్రామానికి చెందిన చిన్నవీరనాగుడు, చంద్రశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై నిలిచివుండగా టి.నారాయణపురం గ్రామానికి చెందిన వీరేష్ అనేవ్యక్తి రోడ్డుపై వేగ ంగా వెళుతూ ఇద్దరు వ్యక్తులను బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో చిన్న వీరనాగుడు తీవ్ర గాయాలపాలుకాగా చంద్రశేఖర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన చిన్న వీరనాగుడును మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే కోలుకోలేక చిన్న వీరనాగుడు మృతి చెందినట్లు ఎస్ఐ తెలియజేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంత బిటీ రోడ్లను పునఃనిర్మించండి

**పాములపాడు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భారీ వాహనాల వల్ల దెబ్బతిన్న గ్రామీణ ప్రాంత బిటి రోడ్లను పునః నిర్మించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు డిమాండ్ చేశారు. బుధవారం పాములపాడు-చెలిమిల్ల రహదారిపై గుంతలు ఏర్పడిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఎంసి కాల్వ నుండి అధిక టన్నుల బరువుతో భారీ టిప్పర్లు తిరగడం వల్ల చెలిమ్లి నుంచి పాములపాడు వరకు బిటి రోడ్డు గుంతలమయం అయి వాహనాల రాకపోకలకు నరకంగా మారిందని ఆరోపించారు. అలాగే కృష్ణారావు పేట నుండి ఆనందాపురం వెళ్లె బిటి రోడ్డు మీదుగా ఎర్రమట్టిని తరలించడం వల్ల నూతన రహదారి బీటలు వారిందని తెలిపారు. నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టరు తక్షణమే గ్రామీణ బిటి రోడ్లను పునఃనిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నేషనల్ హైవే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, కనీసం ప్రజల అవస్థలు పట్టించుకోవడం లేదని తెలిపారు.

# జగన్ ప్రభుత్వ పాపాలే సర్పంచ్‌లకు శాపాలు : ఎమ్మెల్యే



**నందికొట్కూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గత జగన్ ప్రభుత్వం పాపాలే సర్పంచులకు శాపాలు అయ్యాయని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి. మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. కొణిదేల, వడ్డెమాను, కోనేటమ్మపల్లి, శాతనకోట సర్పంచులు తమ గ్రామ సమస్యలు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గత అయిదు ఏళ్ళలో జగన్‌మోహన్‌రెడ్డి సర్పంచులకు నిధులు ఇవ్వకుండా దారి మళ్ళించి సర్పంచుల వ్యవస్థలను నిర్వీర్యం చేశారని అదే సర్పంచులకు శాపం అయిందన్నారు. కొణిదేలలో అంగన్వాడీ కేంద్రాలు ఆరు ఉన్నాయని అందులో ఒకటి మాత్రమే పనిచేస్తుందని మిగిలిన అయిదు కేంద్రాలు సరిగా పనిచేయడంలేదని అవికూడా శిథిలావస్తలో ఉన్న అద్దె భవనాలలో ఉన్నాయని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలలో అంగన్వాడీ భవనాలు నిర్మించుకోవాలని గతంలో తెలిపానని అయిన అద్దె భవనాలలో ఎందుకు నిర్వహిస్తున్నారని, నివేదికలు ఇస్తే అధికారులతో చర్చిస్తామని నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం తుకాలు తక్కువ వస్తున్నాయని తెలుపడంతో సివిల్ సప్లై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తుగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విధ్యుత్ అధికారులు రైతులకు వాల్టా చట్టం అంటూ ఇబ్బందులు పెట్టవద్దని కేవలం నందికొట్కూరు నియోజకవర్గంలోనే వాల్టా చట్టం ఉందని దీనిపై జిల్లా ఉన్నతాధికారులతో చర్చించానని త్వరలో దానిని ఎత్తివేస్తారని, తమాసిల్దార్ ఇచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. శోభారాణి, తహాసిల్దార్ శ్రీనువాసులు, వివిధ గ్రామాల ఎం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రాదాన పక్ష ఉత్సవాలు ప్రారంభం

: కంటి వైద్యాధికారి షేక్షావలి



**ఆత్మకూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులు పలు కంటికి సంబందించిన ఆరోగ్య జాగ్రత్తలు తప్పని సరిగ్గా పాటించాలని ఆత్మకూరు కంటి వైద్యాధికారి షేక్షావలి తెలిపారు. బుధవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కంటి పక్షోత్సవాల కార్యక్రమను ప్రారంభించడం జరిగింది. ముందుగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కంటి వైద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చిన్న వయస్సు నుంచి కంటిని కాపాడుకునే విదంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కంటికి లోపాలు రాకుండా పాలు, గ్రుడ్డు, ఆకుకూర పౌష్టికహార తీసుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించడంతో లోపం ఉన్న విద్యార్థులను 24మందిని గుర్తించి కంటి అందాలను ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు నేత్రానం చేసే విదంగా వివరించామన్నారు. విద్యార్థుల కుటుంబాలలో ప్రమాదవశాత్తు ఎవరైన మరణిస్తే ఆ వ్యక్తి కన్నులను సంబందించిన కంటి వైద్యులతో కలసి 6గంటల లోపు కన్నులను తీయాలని అన్నారు. నేత్రాదానం చేస్తే ఇద్దరు వ్యక్తులకు చూపు ఇచ్చిన వారవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాందీ ప్రత్యేకాధికారి శ్యామల, వైద్య సిబ్బంది, విద్యార్థీనీలు, తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు పంటలపై వ్యవసాయ సూచనలు,సలహాలు చేపట్టవలసిన చర్యలు-ఏడీఏ



**గోనెగండ్ల ఆగస్టు 28 ప్రభాతవార్త :** ప్రస్తుతం సాగు చేసిన వివిధ రకాల పంటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు,సలహాలు,సూచనల గురించి ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యస్ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారి హేమలత వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట వేసి దాదాపు 45 నుండి 60 రోజులు అయ్యింది.ఇప్పుడు గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉంది. కావున రైతులందరు ఈ పురుగు నిఘా కోసం దాని సంతతిని కట్టడి చేయడానికి ఎకరానికి 20లింగా కర్షక బుట్టలు అమర్చుకోవాలి.అలగే వేపనూనె 5మిల్లి లీటర్లు, ఒక లీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు.ఆముదం పంటలో నామాల పురుగును గమనించడమైనది. దీని నివారణకు ప్రాఫినోఫాస్2 మిల్లి లీటర్లు ఒక లీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేయాలని తెలిపారు.కంది పంటలో ఒక ఎకరానికి 20కిలోల యూరియా,15 కిలోల పోటాష్ ఎరువును పైపాటుగా వేసుకోవాలి.అలాగే నల్లి ద్వారా ఆశించే వెర్రి తెగులు నివారణకు డైకోఫాల్ 5మిల్లి లీటర్ ఒక లీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు.మొక్కజోన్న పంటలో ఒక ఎకరానికి 30కిలోల యూరియా,15 కిలోల పోటాష్ ఎరువులు వేసుకోవాలి.అలాగే కత్తెర పురుగు నివారణకు ఏమామెక్టిన్ బెంజోఏట్ 0.3 గ్రాములు ఒక లీటర్ నీటిని కులుపుకొని మొక్క సుదుల్లో మూడు నుండి నాలుగు చుక్కల మందు ద్రావనం వేసుకోవాలి.ముఖ్యంగా పత్తిలో ఇప్పుడు సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు పిచికారి చేసుకోరాదు.పత్తి పంట 100 రోజులు దాటిన తర్వాతనే పరిత్రాయిడ్ మందులు పిచికారి చేసుకోవాలి.వరి నారుమల్లు ప్రధాన పొలంలో నాట్టుకొనుచున్నారు. తప్పకుండ కాలి బాటలు ఉండేటట్లు చూసుకోవాలి,వీటి వల్ల గాలి సూర్యరష్మి బాగా ప్రసరించి తెగుళ్ల బారి తగ్గుతు ందని అన్నారు.

## ఆదివాసి న్యాయ మహా అభియాన్‌తో నల్లమల చెంచు గిరిజనుల అభివృద్ధి

విద్యా, వైద్యం, ఉపాధి ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

**ఆత్మకూరు, ఆగస్టు28, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచు గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆదివాసి న్యాయ మహ అభియాన్ కార్యక్రమాని సెప్టెంబర్ నెలలో పెద్దఎత్తున్న నిర్వహించే విదంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ ఇంచార్జీ పిఓ కేజీ.నాయక్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బైర్లూటి చెంచు గూడెంలో గిరిజనులతో ప్రధానమంత్రి అబియాన్ సంక్షేమ పథకాలపై ముఖాముఖిగా అవగాహన కల్పించారు. ముందుగా గిరిజన గూడెలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు చెంచు గిరిజనులకు చేరవేసే విదంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా నల్లమలలో చెంచు గిరిజనులకు విద్య, వైద్యం, ఆర్థిక ఆదాయ వనరులు సమకూర్చే విదంగా ఐటిడిఏ పనిచేస్తుందని వివరించారు. నల్లమలలో నివశించే ఆదివాసి జాతి గిరిజనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలో ఉన్న చెంచు గిరిజన గూడెలకు సబ్సీడి రుణాలు అందించే విదంగా కృషి చేస్తామని అన్నారు. మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని భరోసా కల్పించారు. త్వరలో జరగబోయో ప్రధాన మంత్రి ఆదివాసి న్యాయ అభియాన్ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు నల్లమలలో నివశించే చెంచు గిరిజనులందరు పెద్ద ఎత్తున్న తరలి రావాలని పిలుపు నిచ్చారు. మండల అభివృద్ధి ఇంచార్జీ అధికారి మోహన్‌కుమార్, ఐటిడిఏ ఏపిఓ నాగార్జున, బైర్లూటి గ్రామ సర్పంచ్ గురువమ్మ, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ ఉద్యోగులు, చెంచు గిరిజనులు పాల్గోన్నారు.

## పాఠశాల్లల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు



**గడివేముల, ఆగస్టు28, ప్రభాతవార్త;** గడివేములలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో బుధవారంనాడు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీఓ అల్లమరాజు శ్రీనివాసరావు, తహసీల్దార్ బి.వి.విద్యాసాగర్, ఎంఈఓ విమల వసుంధరదేవి తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందజేయాలని ఆయా హెచ్‌ఎంలను ఆదేశించారు. ప్రతివారం మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేయాలన్నారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు.డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, కేజీబీవీ స్పెసల్ ఆఫీసరం రుబీనా తదితులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల జాబ్ కార్డు తొలగించారంటూ ఎంపీడీఓకు ఫిర్యాదు

**నంద్యాల టెక్కె, 28 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండలం పుసులూరు గ్రామనివాసి పుల్లయ్య తనతో పాటు తన కుటుంబసభ్యుల జాబ్‌కార్డు తొలగించారంటూ ఎంపీడీఓ సుగుణశ్రీకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు బుధవారం ఎంపీడీఓను పుల్లయ్య కలిసి జాతీయ ఉపాధిహామీ పథకం సిబ్బంది తనతో పాటు తన కుటుంబ సభ్యుల జాబ్‌కార్డులు జులై నెలలో తొలగించారని ఫిర్యాదు చేయగా, ఈ విషయంపై తాను కోర్టుకు వెళ్తానని తెలపగా మీకు జాబ్‌కార్డు వచ్చేలా ఏర్పాటు చేస్తానని ఎంపీడీఓ తెలిపినట్లు ఆయన తెలిపారు. జాబ్ కార్డు తొలగింపులో ప్రమేయం ఉన్న ఉపాధిహామీ సిబ్బందికి మోమో జారీ చేస్తామని ఎంపీడీఓ తెలిపినట్లు పుల్లయ్య తెలిపారు.

## వెల్దుర్తిలో నేడు మండల సర్వసభ్య సమావేశం

**వెల్దుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 29న గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇంచార్జ్ ఎంపిపి మిద్దెరంగయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉంటుందన్నారు.మండలంలోని వివిధ శాఖల అభివృద్ది పనులపై సమీక్ష ఉంటుందన్నారు.ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలి ; సీఐ



**ఆదోనిటౌన్, ఆగస్టు28, ప్రభాతవార్త;** విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని శ్రీ జ్యోతిర్మయి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు విద్యార్థులు మోటార్ సైకిళ్లను నడపరాదన్నారు. అతివేగంగా బైకు రేసింగ్ చేయకూడదన్నారు. కళాశాలలో విద్యార్థులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, గంజాయి వంటి వాటికి పాల్పడరాదన్నారు. బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే..రాజు మార్గం..!

– ఆలూరు ఎస్ఐ సి వెంకట నరసింహులు



**ఆలూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాజీ మార్గమే..రాజు మార్గమని..ఆలూరు ఎస్ఐ సి వెంకట నరసింహులు అన్నారు. బుధవారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల్లో కోర్టులు,పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకుండ వచ్చే నెల 14వ తేదీన నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్‌లో రాజీ పడి కేసులు పరిషా ్కరం చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగ్గితే ఓడినట్లు కాదని అందరి మనసులు గెలిచినట్లని..గెలవడం కన్నా క్షమించడం గొప్ప..అన్నారు. రాజీ పడడం అంటే క్షమించడం రాజీ అయ్యావు అంటే ఓడినట్లు కాదని..నువ్వు మనసున్న మహారాజువని..అర్థమన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఇరువురు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా,ప్రశాంతమైన జీవనం కొరకు ఉపయోగించుకోవాలని కోరారు.

## వ్యక్తి పై దాడి - కేసు నమోదు

**బేతంచెర్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన్నారన్న విషయం పై పంచాయతీకి అని పిలిపించి ఉసేన్ అనే వ్యక్తి పై మాబు, దస్తగిరి, సద్దాంలు దాడి చేశారని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ సజ్జాల్ అలీ బుధవారం తెలిపారు. వివరాల మేరకు బేతంచెర్లకు చెందిన వివాహితను జలదుర్గానికి చెందిన ఉసేనితో గతంలో వివాహమైంది. వీరికి ఓ కుమారుడు జన్మించడం పట్ల బంధువులు అసభ్యకరంగా మాట్లాడారని నీ పుట్టింట్లోనే ఉండాలని వివాహితను ఉసేన్ ఆదేశించడంతో సమస్యను పరిష్కరించేందుకు వివాహిత అన్న అల్లబకాష్ ఉసేన్‌ను జలదుర్గం నుండి బేతంచెర్లకు మాట్లాడేందుకు పిలిపించారు. అయితే తమ పట్లనే దురుసుగా ప్రవర్తిస్తావా పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అని కర్నూలు రహదారిలోని బేతంచెర్ల సమీపంలోని ఉసేని పై సద్దాం, దస్తగిరి, మాబులు దాడి చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సజ్జాద్ అలీ తెలిపారు.

## బీసీ కమ్యూనిటీ హాల్‌కు తాగునీటి పైప్‌లైన్‌కు నిధులు ఇవ్వండి

– కర్నూలు ఎంపి నాగరాజును కోరిన టీడీపీ నాయకులు



**ఆలూరు రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం పరిధిలోని మొలగవెల్లి, ఆస్పరి, బిల్లేకల్, దేవరకొండ గ్రామాల్లో బీసీ కమ్యూనిటీ భవనాలకు, తాగునీటి పైప్‌లైన్లకు టీడీపీ నాయకులు ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, మాజీ ఎంపిపిలు కృష్ణయ్య యాదవ్, బిల్లేకల్ వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చురప్ప, మాజీ ఎంపిటిసిలు ఆంజనేయ, గోపాల్‌లు కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును కోరారు. ఈ సందర్భంగా బుధవారం కర్నూలులో ఎంపిని కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. మొలగవెల్లిలో బీసీ కమ్యూనిటీహాల్, ఆస్పరి, బిల్లేకల్ గ్రామాలకు హంద్రీనీవా నుండి పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి తాగునీరు అందించాలని వారు కోరారు. అలాగే దేవరకొండ మండలంలో చాలా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారు. సమస్యలు విన్న ఎంపి ప్రధాన మంత్రి నిధులు కేటాయించిన వెంటనే ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాంత్, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్నాం పట్టాలు ఇవ్వండి సార్

**కొలిమిగుండ్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామానికి చెందిన ప్రభాకర్, విజయ్, మేరి, దానమ్మ, అశ్వత్తమ్మ, సుబ్బరాయుడు, మాబు, నరసింహుడు వీరందరూ బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డికి సార్ మేం 26/3 సర్వే నంబర్ భూమిలో సాగులో ఉన్నాం కాని మాకు పట్టాలు లేవు. కనుక మా మీద దయ ఉంచి మేం సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి తహసీల్దార్ వెంటనే స్పందించి ప్రభుత్వం అసైన్డ్ భూముల పంపిణీ చేపడితే మొట్టమొదట మీ పేర్లు రాసి ప్రభుత్వానికి పంపుతామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు

**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడం, హిందూ దేవాలయాల్లో అధ్యాత్మికశోభకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడం ఎంతో శుభపరిణామని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యన్ వెంకటరామరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు బ్రహ్మణులకు, అర్చకులకు అనుకూలంగా తీసుకున్న సముచిత నిర్ణయం డిఎన్ఎస్ దేవాలయాల అర్చకులకు రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచడం, మరియు రూ.10 వేలు వున్న వాటిని రూ.15 వేలకు పెంచడం, ప్రతి దేవాలయంలో ఒక బ్రహ్మణ బంధువుని పాలక మండలిలో సభ్యునిగా నియమించడం, హిందూ దేవాలయాల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయడం, హిందూ దేవాలయాల పవిత్రత కాపాడడానికి నిర్ణయాలు తదితర బ్రహ్మణ అర్చక సానుకూల నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బ్రహ్మన జాతికి, అర్చకులకు న్యాయం చేసే సముచిత నిర్ణయాలకు సహకరించిన రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్‌కు బ్రహ్మణ బంధువుల అందరి తరుపున యన్ వెంకటరామరాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం కె నాగరాజు, జిల్లా అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి-ఎంఇఓ ఇందిర

**వెల్దుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంఇఓ-1 ఇందిర అన్నారు.మండలంలోని సర్పరాజపురం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.టీచర్స్ డైరీ,అసెస్‌మెంట్ పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు.విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ఆమె రుచి చూశారు.

## కస్తూర్బాపాఠశాలను తనిఖీచేసిన మండల అధికారులు

**పగిడ్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలోని కస్తూర్బాపాఠశాలను బుధవారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాశాఖాధికారి -2,మురళీమోహన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ తనిఖీ చేశారు. వంటగదిలోని కూరగాయలు, శుద్దజలాలు విదార్థినీలకు సక్రమంగా సరఫరాఅవుతుందాలేదాఅనీ ఆరాతీశారు. పాఠశాలలోవిద్యార్థినీలు ఎంతమంది ఉన్నారనీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యాబోధన ఎలావుందనీ విద్యార్థినీలను పలుప్రశ్నలువేసిన మండల విద్యాశాఖాధికారి-2,మురళీమోహన్‌రెడ్డి జవాబులు రాబట్టారు. పాఠశాలకు అప్రోచ్‌రోడ్డు, త్వరితగతిన అదనపు గదులనిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలనీ సిబ్బంది అధికారుల దృష్టికితెచ్చారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**హొలహర్వి, ఆగస్టు28, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం గ్రామంలో శ్రీ రామాలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, గణపతిపూజ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గంగాజలంతో ధ్వజస్తంభానికి జలాభిషేకం చేశారు. అనంతరం పండితుల వేదమంత్రాలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.హొసళ్లి పట్టాదస్వామి మఠం పీఠాధిపతి శంభులింగ మరిదేవరు, ఎంపీటీసీ సభ్యులు ప్రహ్లాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గుండయ్యస్వామి, నాగేంద్ర, గ్రామపెద్దలు నాగన్నగౌడ్, పంపన్నగౌడ్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**ప్యాపిలి ఆగస్టు28ప్రభాతవార్త:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో త్రైత సిద్దాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞన వేదిక కమిటి ఆద్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు బుధవారం ముగిశాయి. గ్రామంలోని ఎంపిపి స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన మండపంలో సోమవారం కృష్ణుడి ప్రతిమను కొలువు తీరి్చ మూడు రోజులపాటు పూజలను నిర్వహించారు. గ్రామ పురవీదుల గుండ నిర్వహించిన ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. కమిటి అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని స్వామికి పూజలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సుధాకర్‌నాయుడు, జమాల్‌బాష, పుల్లయ్య, మధు, మల్లికార్జున, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**కొలిమిగుండ్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో పేకాటాడుతున్న ఆరు మంది జూదరులను అరెస్ట్ చేసినట్లు సీఐ రమేష్ బాబు వెల్లడించారు. అంకిరెడ్డిపల్లె గ్రామ సమీపంలోని గీతాశ్రమం వద్ద పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఆరుగురు నిందితులతోపాటు రూ.3,150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రమేష్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా వదిలిపెట్టె ప్రసక్తిలేదని ఈ సందర్భంగా సీఐ రమేష్ బాబు తెలియజేశారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా వెంకటరమణ

**నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** నందికొట్కూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మూల వెంకటరమణ నియమితులయ్యారు. గతంలో పనిచేసిన బి.వెంకటేశ్వర్లు పదవి కాలం ముగియడంతో ఆయన స్థానంలో బుధవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాలకవర్గం సభ్యులు అందరు ఏకగ్రీవంగా న్యాయవాది మూల వెంకటరమణ పేరును ఆమోదించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాలడుతు పురపాలక సంఘం తరుపున న్యాయవాదిగా పని చేసి అభివృద్దికి తోడ్పడుతానన్నారు.

## మైనార్టీ హాస్టల్ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన మైనార్టీ జిల్లా అధికారులు



**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని గణేష్ నగర్‌లో మైనార్టీ సంక్షేమ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ నందు మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ సంక్షేమ అధికారి సునీల్ కన్నాకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లితే మధ్యాహ్నం అవుతున్నా కార్యాలయంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లాలు మాట్లాడుతూ హాస్టల్‌లో పురుగుల అన్నం, పసుపు నీళ్ల తినలేక అనారోగ్యానికి గురవుతున్నారని మెను సరిగా పాటించకుండా విద్యార్థులను అనారోగ్యానికి గురిచేస్తున్నారని విమర్శించారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా పట్టించుకోకుండా ఏదో మాయమాటలు చెప్పడం తప్ప సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు. విద్యార్థులు తాగడానికి, వాడుకోవడానికి ఉపయోగిస్తున్న నీళ్ళలో పురుగులు, కీటకాలు రావడం వల్ల చాల సార్లు విద్యార్థులు అనారోగ్యం చెందారని వాపోయారు. తక్షణమే జిల్లా కలెక్టరు స్పందించి గణేష్‌నగర్‌లో ఉన్న మైనార్టీ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి అక్కడున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి, ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు అబుబక్కర్ సాయి కార్యదర్శులు మల్లేష్, అర్యన్, హాస్టల్ విద్యార్థులు అక్బర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే పగడ్బందీగా చేయాలి



**కల్లుదేవకుంట(మంత్రాలయం), ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల బిఎల్‌ఓలు ఓటరు నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా చేయాలని మండల తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని సూగూరు,కల్లుదేవకుంట,చిలకలడోణ గ్రామాల్లో ఓటర్ల ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు.బిఎల్‌ఓలతో వివరాలు సేకరించారు.నూతన ఓటర్ల నమోదు,మృతి చెందిన ఓటర్లను తొలగించుట తదితర వాటిని బిఎల్‌ఓలు ఇంటింటికి తిరుగుతూ చేయాలన్నారు.బిఎల్‌ఓలు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.వీరివెంట ఈడిటి గురురాజారావు బిఎల్‌ఓలు శ్వేత,నాగేష్,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## మద్యం విక్రేత అరెస్ట్

**బనగానపల్లె, ఆగస్టు28, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామం నందు మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నందివర్గం గ్రామానికి చెందిన సలాది బాలకృష్ణుడు అనే వ్యక్తి క్వార్టర్స్ బాటిల్స్ అమ్ముతుండగా దాడి చేసి అతని వద్ద నుండి 22 క్వార్టర్స్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పార్వతికి న్యాయం చేయడంలో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గత 23రోజులక్రితం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న మోడల్‌స్కూల్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న విధ్యార్థిని కురువ పార్వతి కుటుంబానికి న్యాయం చేయడంలో ప్రభుత్వ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగరం థామస్ అన్నారు.బుధవారం స్థానిక తహశిల్దార్ సల్కాపురం రవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతి ఆత్మహత్యకు పాల్పడి 23రోజులు గడిచినా పోస్ట్‌మార్టం,ఫోరెన్సిక్ రిపోర్టులు రావడంలో ఎందుకు ఆలస్యంఅవుతుందో తెలియడం లేదన్నారు.కావున లోలోపు ఏదో గూడుపుఠాని ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.పార్వతి కేసును పక్కదోవ పట్టిస్తే సంబంధిత అధికారులపై ఎస్‌పి,కలెక్టర్‌ను ఆశ్రయిస్తామన్నారు.కావున పార్వతి కుటుంబానికి తప్పకుండా న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తిరుమలేష్,వీరేష్,దివాకర్,రవి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యాగంటిలో ముగిసిన వేలంపాటలు

**బనగానపల్లె, ఆగస్టు28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం వేలంపాటలు నిర్వహించారు. ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, పర్యవేక్షణాధికారి చక్రభరత్, యాగంటిపల్లె బండి మౌలీశ్వరరెడ్డి సమక్షంలో నిర్వహించిన వేలంపాటలో బొమ్మలు, పండ్లు అమ్ముకును హక్కును మీరాపురం గ్రామానికి చెందిన బి.గోపాల్‌రెడ్డి రూ.6.55లక్షలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే రూ.15వేలు అధికంగా ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. ఐస్‌క్రీమ్‌ను హక్కును పాతపాడు గ్రామానికి చెందిన ఓ.మధుసూదన్ రూ.4.70లక్షలకు దక్కించుకున్నారన్నారు. గత సంవత్సరం కంటే రూ.2.20లక్షల అధికంగా ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. 9/9/2024 నుండి 8/9/2025 వరకు అమ్ముకునే హక్కులు ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, తలనీలాలు ప్రోగు చేసుకునే, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు కొరకు డిపాజిట్ కట్టడానికి ఎవరు ముందుకు రానందున వేలం వాయిదా వేసినట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, పాటపాదారులు పాల్గొన్నారు.

## త్యాగరాజస్వామి ఆలయ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం



**కొలిమిగుండ్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ త్యాగరాజస్వామి సమేత కోదండ రామస్వామి ఆలయ ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్ఠ పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. పూజల్లో భాగంగా ఈ నెల 29వ తేదిన విశేష పూజలు, 30వ తేదిన ఆలయ ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే అన్నదానం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాయిబ్రాహ్మణ నిర్వాహకులు తెలిపారు.

# అధికారుల పై.. చర్యలేవి..!

- మీరు చెప్పినట్లు మేం చేయం
- మాకు నచ్చినట్లు మేం చేస్తాం
- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- చిన్నపాటి చినుకుపడితే ఆ రహదారి అస్తవ్యస్తం
- వాహనదారులు ప్రజలు ఆ రోడ్డుకు రావాలంటే ఇబ్బందులు తప్పవా..!

**ఆలూరు రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:**
ఆలూరులోని అరికెర రోడ్డులో చినుకు పడితే నిలుస్తున్న వర్షపు నీరు డ్రైనేజీల ద్వారా ఆ రోడ్డు వైపు ఉన్నటువంటి చిరువ్యాపారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి బుధవారం ఆలూరు మార్కెట్ ఉండడం ద్వారా మరియు అటు వైపు మోడల్ స్కూల్, గర్ల్స్ హైస్కూల్ మరియు బాయ్స్-1 స్కూల్ ఉండడం వల్ల విద్యార్థులు కూడా ఉదయం పూట నడుచుకుంటు వెళ్లాలంటేనే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అటు విద్యార్థులు సైకిల్ పై వెలుతున్నప్పుడు కిందపడి చాలా మంది గాయాలపాలయ్యారు. అటు ప్రధాన దేవస్థానాలు ఎల్లార్తి, దేవరగట్టు ఉండడంతో భక్తులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అటు ఎల్లార్తి, హోళగుంద ప్రధాన రహదారి కావడంతో ఆ రోడ్డుకు వాహనాలు రాకపోకలు ఇబ్బందిగా మారింది. వర్షపు నీరు ప్రధాన రహదారిలో నిల్చుండడంతో రెండు పక్కల బంకులు ఉండడం వల్ల ప్రజలకు ఇక్కట్లు తప్పడంలేదు. రహదారికి డ్రైనేజీ, కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో నీరంతా రోడ్డు పై నిలిచి ఉండి కుంటలను తలపిస్తుంది. అక్కడ మటన్ షాప్, చికెన్ షాప్ ఉండడంతో ఆ గలీజ్‌కు దోమలు, ఈగలు అక్కడ కూర్చొని వాటి పై వాలడంతో రోగాలు వ్యాపిస్తున్నా సంబంధించిన ఫుడ్ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీరు రోడ్డు పై నిల్వ ఉండకుండా రహదారి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని అక్కడ ఉండే చిరు వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్రంలో దివ్యాంగులకు రూ 6000ఇచ్చిన ఘనత మాదే : యంపి

**నంద్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి**







రాష్ట్రంలో దివ్యాంగులకు రూ 6000 ఇచ్చిన ఘనగ మా ప్రభుత్వనదే అని నంద్యాల యంపి బైరెడ్డి శబరి అన్నారు. బుదవారము అమె కాన్వాయితో బయటకు వెళ్లుతుండా రెండు కళ్లు లేని దివ్యాంగుడు దళిత బీమన్న కుటుంబముతో యంపిని కలిశారు. తనది నంద్యాల జిల్లా చాబోలి గ్రామమని రెండు కళ్లు లేవని కుటుంబము పోషించుకోవడానికి ఉపాద ఇచూపాలిని యంపి కోరారు. దీనితో యంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రిఒ నారాచంద్రబాబునాయుడు మీలాంటి వాళ్లకు అండగా ఉందేందుకే నెలకు 6000 పించను అందిస్తున్నారని చెప్పారు. మీ సమస్య జిలా ్లకలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరిస్తాని చెప్పారు.

**చింతలకుటుంబానికి ఓదార్చిన యంపి**

నంద్యాల తెలుగుదేశం సీనియర్ నాయకులు చింతల సుబ్బారాయుడు గత మూడు రోజుల క్రితము గుండెపోటు మృతి చెందారు. అయన కుటుంబాని బుదవామబు యంపి బైరెడి శబరి పరామర్శించి ఓదార్చారు.

**గ్లోబుల్ సమ్మెట్‌కు రండి -యంపికి అహ్వానము**

రాజస్థాన్‌లో జరుగుతున్న మౌంట్ అబూశాంతివనము ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అద్వర్యంలో అక్టోబరు 4వ తేదినుంచి 7వ తేది వరకు జరుగు 2024 గ్లోబుల సమ్మెట్‌లో పాల్గొన్నాలని యంపి బైరెడ్డి శబరిని బ్రహ్మకుమారీలు బుదవారము అహ్వాన పత్రిక అందించారు.

## "వైఎస్ఆర్ పేరుతోనే హెల్త్‌క్లీనిక్"

### వార్తకు స్పందన

- పేరు... ఫోటో తొలగింపు

**నంద్యాల టెక్కె, 28 ఆగష్టు, ప్రభాతవార్త:**



నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో గ్రామ సచివాలయం బోర్డు పక్కన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోతో పాటు "వైఎస్ఆర్ పేరుతోనే హెల్త్‌క్లీనిక్" కొనసాగుతోదంటూ ఈనెల 27వ తేది మంగళవారం వార్త దినపత్రికలో వార్త వెలువడిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయంపై వార్త రావడంతో సచివాలయం, వైద్యశాఖ అధికారులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోపై, వైఎస్ఆర్ పేరుపై పెయింటింగ్ వేశారు.

## అందరం కలిసి నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం

- ఎం.పి.బైరెడ్డి శబరి



**నందికొట్కూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
కేంద్రం నిధులు తెస్తాను అందరం కలిసి నియోజకవర్గం అభివృద్ధి చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎం.పి. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎం.పి. బైరెడ్డి శబరి మాట్లాడుతు గతంలో టిడిపి ఎమ్మెల్యేగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్దే తప్ప ఎవరు ఏమి చేయలేదని గత అయిదేళ్ళు జగన్ చర్యలతో అభివృద్ధి కుంటుపడిందని అందరం కలిసి అభివృద్ధి చేద్దామన్నారు. పట్టణ సమీపంలోని పగిడ్యాల రోడ్డులో వికలాంగులకు గతంలో పట్టాలు ఇచ్చి స్థలాలం కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులను ఆదుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కావున ఆ స్థలం పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. దిశ కమిటీ కింద 42 కేంద్ర పథకాలు వస్తాయని, అలాగే జలజీవన్ మిషన్ బోర్డు కమిటీ మెంబర్స్ అమోదంతో చేయాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సహకారం, ఎం.పి.నిధులు 25శాతంతో అభివృద్ధిక చేస్తామన్నారు. అలాగే కొంత మంది మారుతినగర్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో స్థలాలు ఆక్రమణలు చేశారని వాటిపై విచారణ చేపట్టాలన్నారు. తొలిసారి సమావేశానికి హాజరయిన ఎం.పి.ని మహిళా కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

## ఫేక్ పోన్‌పే చూపించి బంగారు నగలు అపహరణ

**కోవెలకుంట్ల, అగస్టు 28, ప్రభాతవార్త**
కోవెలకుంట్ల పట్టణము ఇద్దరు దంపతులు బంగారు షాపుకు వచ్చి నగలు కొనుగోలు చేసిన పోన్ పే చేశామని చూపించి బంగారు నగలు ఎత్తికెల్లిన ఘటన బుదవారము జరిగింది. పట్టణంలోని యస్‌యల్‌వి ట్యాక్సీ ఎదరుగా ఉన్న సుబ్బయ్యఅనే బంగారు నగల వ్యాపారి వద్దకు ఇద్దరు దంపతులు వచ్చి బంగారు నగలు కావాలని కోరగా వారికి వ్యాపారి వాటిని చూపించారు. దీనితో వాటిని తీసుకుని ఫేక్ పోన్‌పే చేసి వారు ఉడాయించారు.వారు వెల్లిన పిదప దానిని చెక్ చేసుకుంటే ఫేక్‌గా తెలిడము వ్యాపారి హవాక్కు అయి లబోదిబో అంటు పోలీసులను అశ్రయించినట్టు సమాచారము.

## మద్దిలేటిస్వామి ఆలయానికి హుండీ ఆదాయం రూ.18.26లక్షలు

**బేతంచెర్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:**
ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలోని హుండీల ద్వారా 29 రోజులకు రూ.18,26,371ల ఆదాయం చేకూరినట్లు కార్యనిర్వహణాధికారి ఎం.రామాంజనేయులు, దేవాదాయశాఖ అధికారి బ్రహ్మానందరెడ్డి బుధవారం తెలిపారు. స్వామి వారి ఆలయంలోని హుండీలను భక్తులు, ఆలయ సిబ్బంది, బ్యాంకు అధికారులు, దేవాదాయశాఖ అధికారి బ్రహ్మానందరెడ్డి, ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో లెకి ౖంచడం జరిగింది. ఇందులో స్వామివారి హుండీల ద్వారా రూ.15,53,023ల నగదు, 20గ్రాముల బంగారం, 940గ్రాముల వెండి అలాగే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ ద్వారా రూ.2,73,348ల నగదు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొత్తం రూ.18,26,371ల నగదు, 20 గ్రాముల బంగారం, 940 గ్రాముల వెండి కేవలం 29 రోజుల్లోనే భక్తులు స్వామి అమ్మవార్లకు హుండీల ద్వారా సమర్పించినట్లు వారు తెలిపారు.



## నూతన సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ..!

**హోళగుంద, ఆగస్టు 28, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన హోళగుందలో స్థానిక మార్కెట్ పక్కనున్న బిసి కాలనీకి వెళ్లే దారిలో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే విరుపాక్షి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షికి వైసిపి నాయకులు,కార్యకర్తలు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు వేగవంతం చేయాలన్నారు. హోళగుందతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సిసిరోడ్లు ఎక్కడ అవసరమైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే వర్షాకాలం కావడంతో గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ జ్వరాల నుండి తమను తాము కాపాడుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభి ంచారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా టాపర్‌గా నిలిచిన ఫస్ట్‌ఇయర్ సిఈసి గ్రూపు జె మేఘన అనే విద్యార్థిని ఎమ్మెల్యే అభినందించి రూ.10వేలు నగదును బహుమతిగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరు,తల్లిదండ్రుల పేరు,విద్యాభోదన చేసిన గురువులతో పాటు ఆలూరు నియోజకవర్గాన్ని జిల్లా స్థాయిలో కాకుండ రాష్ట్ర స్థాయిలో పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. అలాంటి విద్యార్థులకు మంచి ప్రోత్సాహం అందిస్తానని పేర్కొన్నారు. కళాశాలలో ఏవైన సమస్య లుంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకొస్తే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అలాగే ఆదోని రోడ్డులో ఉన్న వాల్మీకి ట్రస్టును పరిశీలించి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,మాజీ సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున,సింధువళం హనుమప్ప,ఎంపిటిసి మల్లికార్జున,మల్లయ్య,వార్డుమెంబర్ భాషా,సర్పంచ్ తనయుడు పంపాపతి,ఎస్‌కె గిరి,లింగంపల్లి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, పెద్దగోనెహాల్,ఇంగళదహాల్ సర్పంచ్‌లు వెంకటరెడ్డి,వెంకటరామిరెడ్డి,వైకాపా యువ నాయకులు రహంతుల్లా,హాఫీజ్,సిద్దప్ప,ముద్దటమాగి వెంకటేష్, రఫీక్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం

- వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సీఐ మంజునాథరెడ్డి
- బిగ్ టీవీ సేవలను ప్రశంసించిన సీఐ
- శిబిరంలో పాల్గొన్న 352 మంది రోగులకు ఉచితంగా మందుల పంపిణీ



**బనగానపల్లె, ఆగస్టు28, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రసారమవుతున్న ప్రముఖ న్యూస్ ఛానల్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో కర్నూలుకు చెందిన అమిలీయ ఆసుపత్రి సహకారంతో స్థానిక ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలోని పొదుపు భవనంలో నిర్వహించిన ఈ వైద ్య శిబిరాన్ని బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడివో నాగరాజు పాల్గొన్నారు. శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మంజునాథరెడ్డి తాను కూడా వైద్యసేవలు పొంది ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన బిగ్‌టీవీ జర్నలిస్ట్ బృందాని ్న ఉచిత వైద్యసేవలు అందించిన డాక్టర్ల బృందాన్ని ప్రశంసించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి మెరుగైన వైద ్యం పొందలేని పేద, మధ్య తరగతి వరకు ఈ ఉచిత వైద్యశిబిరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రజా సమస్యల పై స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే మీడియా ప్రజారోగ్యం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహించి ఈ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఆయన బిగ్‌టీవీ మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రతినిధి బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ సయ్యద్ బాషాలను ప్రశంసించారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమైన వైద్య శిబిరం సాయంత్రం 4గంటల వరకు శిబిరం కొనసాగింది. శిబిరంలో పట్టణానికి చెందిన పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్యసేవలు పొందారు. అమీలియ ఆసుపత్రి కార్డియాక్ వైద్య నిపుణుడు డాక్టర్ వెంకట గణేష్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ కె.నిరంజన్, డీఎంవోలు డాక్టర్ ప్రసన్న, డాక్టర్ రమాదేవి, ఆడిమినిస్ట్రేటివ్ విభాగం సిబ్బంది ఆర్.వాణి, సురేఖ, ప్రసాద్, కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న 352 మంది రోగులకు వివిధ రక్త పరీక్షలు, వైద్య, కంటి చికిత్స పొందిన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, సర్జరీ అవసరమైన వారు కర్నూలు కేంద్రంలోని అమీలియా ఆసుపత్రికి వస్తే వారికి ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన చికిత్స అందిస్తామని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

## రివర్స్ టెండరింగ్‌తో నందికొట్కూరుకు నీటి సమస్య

- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య




**నందికొట్కూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలనలో చేపట్టిన రివర్స్‌టెండరింగ్ వలన నందికొట్కూరుకు నీటి సమస్య ఏర్పడిందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య తెలిపారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ హాయాంలో 110 కోట్లతో అలగనూరు రిజర్వాయర్ నుండి పట్టణానికి పైపులైన్ల పనులు జరుగుతుండగా ప్రభుత్వం మారిందని అధికారం చేపట్టిన జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేశాడన్నారు. పట్టణంలో శానిటేషన్ పనులు సక్రమంగా జరగడంలేదని ఇటీవలే కాలనీలో పర్యటించినప్పుడు నాదృష్టికి వచ్చిందని కావున సీజినల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మెజార్టీ సభ్యులు ఇచ్చిన అజెండాలోని అంశాల అన్నింటికి ఆమోదం తెలపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ ఆధ్వర్యంలో పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం, ఎస్సైలు భారీ భంధోబస్తు నిర్వహించారు.

## 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**బండిఆత్మకూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:**
అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని వారిపై కేసులు నమోదు చేశారు. బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో సుబ్బరాయుడు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారం రావడంతో పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..!

- కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజు



**ఆలూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు,మండల కన్వీనర్ అశోక్ యాదవ్,మాజీ ఎంపిపిలు కృష్ణ యాదవ్,బిల్లేకల్ వెంకటేష్,మాజీ జడ్‌పిటిసి ఉచ్చీరప్ప,మాజీ ఎంపిటిసి అంజినేయ, గోపాల్‌లు కర్నూలులో ఎంపిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపితో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని మొలగవల్లి,ఆస్పరి,బిల్లేకల్లు,దేవనకొండ గ్రామాల్లో బిసి కమ్యూనిటీ భవనాలు,తాగునీటి పైప్‌లైన్లకు నిధులు అందించాలని కోరారు. అలాగే మొలగవల్లిలో బిసి కమ్యూనిటీ హాల్,బిల్లేకల్లు,ఆస్పరి గ్రామాలకు హంద్రీనీవా నుండి పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి తాగునీరు అందించాలని కోరారు. దేవనకొండ మండలంలో చాలా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. సమస్యలు విన్న ఎంపి పంచలింగాల నాగరాజు ప్రధానమంత్రి నిధులు కేటాయించి ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషిరెడ్డి,జలందర్,శేఖర్,ఏకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించండి

- జేసీ డా.బి.నవ్య



**కర్నూలు, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
పతకాలను సాధించే దిశగా క్రీడాకారులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఔట్ డోర్ స్టేడియంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదిన జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్, క్యారమ్స్, యోగ, హై జంప్ చేస్తున్న క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అక్కడే వసతి పొందుతూ శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో మాట్లాడుతూ ఏ క్రీడ పోటీలకు సిద్ధం అవుతున్నారు, ఏ కళాశాలలో చదువుతున్నారని జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులను పరిశీలించి పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. అనంతరం ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడలు, క్రీడాకారులకు అందజేసే సౌకర్యాలపై డిఎస్డిఓను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎస్డిఓ భూపతిరావు, ఔట్ డోర్ స్టేడియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18ఏళ్ల లోపు విద్యార్థులు బైక్‌లు నడపరాదు..!

- ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు

**ఆదోని, ఆగస్టు 28, ప్రభాతవార్త**
18ఏళ్ల లోపు విద్యార్థులు బైక్‌లు నడపరాదని ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు అన్నారు. పై అధికారుల ఉత్తర్వుల మేరకు బుధవారం పట్టణంలోని జ్యోతిర్మయి జూనియర్ కాలేజీ నందు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సం॥లలోపు స్టూడెంట్స్‌కు తల్లిదండ్రులు బైక్‌లు కొనివ్వరాదన్నారు. అలాగే విద్యార్థులు ఎటువంటి యు టీజింగ్,ర్యాగింగ్‌కు పాల్పడకూడదన్నారు. గంజాయిలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గోతిలో కూరుకుపోయిన లారీ..!

- ఆ మార్గంలో స్థంభించిన ట్రాఫిక్..
- వాహనదారులు,ప్రయాణికుల ఇక్కట్లు..

**తుగ్గలి, ఆగస్టు 28, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన తుగ్గలిలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన పెద్దగోతిలో గుత్తి వైపు నండి ఆదోని వైపునకు వెళుతున్న లారీ కూరుకుపోయింది. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపునీరు చేరి బ్రిడ్జికి ఇరువైపులా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో ప్రతి రెండు రోజులకొకసారి ఆ మార్గం గుండా లోడుతో వెళ్తున్న భారీ వాహనాలు టైర్ల వద్దనున్న చెకప్ గేర్ కట్టలు కట్టాయి వాహనాలు మద్యలో నిలిచిపోతున్నాయి. దీంతో మార్గం గుండా వెళ్తున్న ప్రయాణికులకు ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జికు వాహనాలు వెళ్లేందుకు ఒకే ద్వారం ఉండడంతో బెంగళూరు నుండి మంత్రాలయం వెళ్లాల్సిన ప్రయాణికులకు ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది. దీనికి తోడు,రైల్వే అండర్ బ్రిడ్జిలోకి చేరిన వర్షపునీరు అక్కడ ఏర్పడిన పెద్ద పెద్ద గోతులలో చేరడంతో ప్రయాణం నరకంగా మారిందని,ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయం భయంగా వెళ్లాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను వర్షపునీటిని అటు రైల్వే అధికారులు కానీ,ఆర్‌అండ్‌బి అధికారులు కానీ పట్టించుకోవడం లేదని తమకు పెద్ద సమస్యగా మారిందని అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ మార్గం గూండా అధికారులు, పాలకులు ప్రయాణిస్తున్నా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, వాహనదారులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు గమనించి తుగ్గలిలోని రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలుస్తున్న వర్షపు నీటిని,ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను పూడ్చి సమస్యను శాశ్వత పరిష్కారమార్గం చూపాలని ప్రయాణికులు, వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

